# ఉషోదయం

— హిమబిందు

నరిత కళ్ళు నిండా నీళ్లు నిండుకున్నాయి. 'ఈ నంబంధం తప్పిపోతుందని ఎంతోకుమిలి పోసాగింది. తప్పిపోతేపోయింది. విషయాన్ని అమ్మానాన్నకు చెబితే.. వాళ్లు బ్రతుకుతారా? యిప్పటికే తనకు పెళ్లి చేయలేని వారి నిస్సహాయతకు ఎంతోదిగులుపడి పోతున్నారు. భగవాన్... అతనే యితను కావాలా?

కానీ ఆమె ఎంతో ఆశ్చర్యపోయేలా ఉత్తరంవచ్చింది 'మీ అమ్మాయినచ్చింది... లగ్గాలు పెట్టుకుందామని.' ఆ యింట్లో నంతోషపు మతాబులు వెలిగాయి... కానీ నరిత గడగడవణికిపోయింది.


నరిత ప్రైవేట్ కంపెనీలో జాబ్‌చేస్తోంది. తండ్రి బట్టల కొట్లో పద్దులు వ్రాస్తాడు. ఉన్న ఒక్కకూతురు పెళ్లి చేయటానికి ఐదు నంవత్సరాలనుండి ఎంతో నతమతపడి పోతున్నాడు. పెద్దగా అందగత్తెకాదు. పెద్దకట్నం యివ్వలేరు... జాబ్‌వుంది... దాన్ని ప్లస్‌పాయింట్‌గా ఎంతమంది చూస్తున్నారు? రావటం... నచ్చకపోవటం లేదా కట్నం దగ్గర చిట్లి పోవటం జరగసాగాయి. నరిత మనసెంతో నలిగిపోయింది. అలాంటి నమయంలోనే రాజన్‌తో పరిచయంకావడం జరిగింది. నంవత్సరంలో ఎంతో స్నేహం పెంచుకున్నారు. వేరే వూరు ట్రాన్స్‌ఫర్ అయింది అతనికి. అయినా మధ్య మధ్య అతను వచ్చి ఆమెను ఓదార్పటంతో అతను మనసున్న మనిషిగా అంచనా వేసుకోటానికి కారణమయింది. పెళ్లిచేసుకుంటానని అంటే ఉప్పొంగిపోయింది నరిత... చెల్లెలు పెళ్లికాగానే చేసుకుందామని అన్నాడు. విషయం అందరికీ అప్పుడే చెప్పవద్దను కున్నారు. అతను బిజీగా వున్నానని లెటర్స్‌వ్రాయటం నరిత నమాధానం యివ్వటం అతను నెలకోసారి రావటం... చాలా రోజులు గడుస్తున్నాయి.

ఒకసారి లెటర్‌లో బాగా జ్వరం వచ్చిందని వ్రాశాడు. నరిత మనసును నమాధాన పరుచుకోలేక వెళ్లింది అవూరికి... అతను రూమ్‌లోనే వున్నాడు... పెద్దగా చిక్కినట్లు ఏమన్పించలేదు నరితకు... కాస్త గడ్డం పెరిగింది అంతే...అదేమాట అంటే...

"ఛీ... నువ్వు రాతి గుండె ప్రేయసివి." అనిముద్దుగా వినుక్కుంటున్న అతన్ని మురిపెంగా చూసింది.


ఆ మధ్యాహ్నం. అతనితో చనువుగా మాట్లాడుతూ వద్దనుకుంటానే అతని చేతుల్లో వరిగిపోయింది... ఫలితం... యిదిగో యిలా.

• • •



రాజన్ నుండి లెటర్స్ రావటం తగ్గటంతో తల్లడిల్లి పోతూలెటర్ వ్రాసింది.. నమాధానం లేకపోవటంతో అతని దగ్గరికి వెళ్లింది.

"పిచ్చి మోహమా? ఎన్ని యుగాలు గడిచినా మీ చరిత్రయింతే... ప్రేమ అనటమే అలస్యం చేతుల్లోవాలి పోవటమే... ఎలావుంది నానటన... బాగుందా?"



'నటనా' దిమ్మెరపోయింది.

"లేదంటే నిజమా? యింత అందమయిన ముఖంనాకు దొరకదనా? యింకో విషయంచెప్పనా నువ్వు స్పృహపోతావేమో నాకు పెళ్ళయింది, యిద్దరు పిల్లలుకూడా... దానికి విడాకులిచ్చాననుకో.. నా.. నేను ప్రస్తుతంచేసేది యిదే.. వల విసరటం వారితో వారిజీవి తాంతం ఆడుకోవటం" వకవకనవ్వుతున్న అతన్ని గుడ్ల వ్రుగించిచూడటం తప్ప ఏమీచేయలేకపోయింది... అతని గురించి చెబుతున్న మరికొన్ని విషయాలు విని వెనక్కి వచ్చేసింది... మనసు దిటవుచేసుకుని ఆఫీసుకు వెళ్తున్న సరితకు మరోషాక్... తను.. తన ప్రగ్నెన్సీ... మరో వూరు పోయి టెస్ట్ చేయించుకుంది... విషయంతె ల్సుకుని మనసులో ఏడ్చింది. తల్లడిల్లిపోయింది. తన మనసులోమాట మనసులోనే దాచుకుంది.

రెండురోజుల్లో వస్తానని హైదరాబాద్ వెళ్లింది... తల్లీ తండ్రిని మోసంచేస్తున్నందుకు కుమిలిపోయింది... విషయం తెలిస్తే వాళ్ళు బ్రతుకుతారా? ఏదో మొండి ధైర్యం తెచ్చుకుంది సరిత... ప్రయత్నంచేయటం తన వంతు... ఫలితం లేకుంటే హైద్రాబాదులో చావటానికి ఎన్నో మార్గాలు వున్నాయి.

'ఏక్సిడెంట్‌లో చనిపోవచ్చు... ఏ వెహికిల్ క్రిందో వడితే సరి...'

'నీళ్లల్లో దూకితే సరి... యిలా ఎన్నెన్నో ఆలోచనలు... డాక్టర్ కృష్ణవేణి అన్న బోర్డ్ చూసి రిక్షా ఆపింది. యింకా డాక్టర్ రాలేదు. కుర్చీలో నన్నంచు జరీధోవతి అతను ఎక్స్‌ప్రెస్ చూస్తున్నారు.

'ఏమండీ.'

పేపర్ తొలగించి చూశారు... ఏభై ఏళ్ల వయసుండవ చ్చేమో అనుకుంది... అతన్ని అడిగివివరాలు తెల్సు కుంది... మాటల్లో వడ్డారిద్దరూ... కాంపౌండరు సిస్టరు అటు యిటూ తిరుగుతున్నారు... అతని మాటలు బట్టీ ఎంతో మంచివాడుగా ఊహించుకుంటూ...

"మీకూతురులాంటి దాన్ని. నాకో సహాయంచేయగల రా?" అంటూ కన్నీళ్లతో అడుగుతున్న సరితను ఆశ్చ ర్యంగా చూశాడతను.

"నన్ను బ్రతికించండి... మా యింటివరువు మర్యాద లు మీ చేతుల్లో వున్నాయి. ఈ ఒక్క సహాయంచేస్తే మీకు బ్రతికినంతకాలం ఋణపడివుంటాను." రెండుచే తులూ జోడిస్తూ అటు యిటు చూస్తూ ఏడుపు ఆపు కుంటున్న ఆమెను చూస్తూలేచి ప్రక్కనకూర్చుని "ఏంకా వాలమ్మా... చెప్పు... నాచేతనయిన సహాయం చేస్తాను."

"నాకు... నాకు ఏబార్షన్ చేయించాలి...నేను మీకు సంబంధించిన అమ్మాయినని చెప్పాలి... ప్లీజ్... ఈ సహాయంచేయండి" అంటూ గభాలున వంగి అతని పాదాలను తాకిన సరితను ఆపి ఆమెనుండి విషయాన్ని అంతా తెల్సుకున్నారు.

* * *

"డాక్టర్ మంచివారేనా?"

చిన్నగా నవ్వారు రామచంద్రంగారు.

"బాగా తెలిసినావిడ... ఎంతో మంచిది..." తర్వాత ఆయన ఏంచెప్పారోగాని సరితకు ఎబార్షన్ జరిగిపో యింది... వచ్చేముందు అతనిపాదాలకు ఎన్నిసార్లు నమస్కరించిందో... ఎన్నోసార్లు పిచ్చిపిల్ల అంటూ ఆప్యా యంగా తల నిమిరిన ఆస్పర్శను తను ఏనాడు మర్చిపో యింది. మానుతున్న గాయంరేగినట్లయింది.

పెళ్ళి చూపులకు రామచంద్రంగారు కొడుకుతో రావ డంతో బిగుసుకుపోయింది. తనను చూసిముందు అతని కళ్ళల్లో ఆశ్చర్యం తర్వాత ఎంతో సరదాగా మాట్లా డటంతో వళ్లంతా చలికట్టెలాకాసాగింది.

పెళ్లయిపోయి అత్తవారింటికి వచ్చింది... భర్త యింజనీరు... తన అదృష్టానికి మురిసిపోలేక పోతోంది... మనుషుల్లో యింతమంచి మనసున్నవాళ్లు వుంటారా? భగవాన్... ఏమిటి ఈయనగారి తత్వం... ఏమి జరగనట్లే మాట్లాడతారేమిటి? భర్త, అత్తగారు అడపడుచు ఎంత ప్రేమగా చూస్తున్నారు తనని... ముందు జీవితమే లేదనుకున్న తనకి యింతమంచి జీవితమా? యిదికలా? నిజమా? దిగులు భయం మధ్య మధ్య సంతోషంవీటి మధ్యనే ఆరునెలలు గడిచాయి...

ఆరోజు సరిత భర్త బెంగుళూరు వెళ్లాడు ఏదో పనివుందని... అత్తగారు అడపడుచు సినిమాకి వెళ్లా రు. మామగారితో "భోజనానికి రండి" అని చెప్పాలని హడావిడిగా వచ్చిన సరిత కొయ్యబారిపోయింది ఆగొంతువిని అది... అది రాజన్‌ది.

"ఏవీ ఆ లెటర్స్?"

"యివిగో. డబ్బు యివ్వండి" లెటర్స్‌లాక్కుని ఫోన్ దగ్గరికి నడిచారు రామచంద్రంగారు. భయపడుతూ లేచి నిల్చున్నాడు రాజన్.

"యస్ నేనే... లాయర్ రామచంద్రాన్ని... నేను ఒకతని విషయం చెప్పాను గుర్తుందా. అదేనయ్యా బాబూ ఎంతోమంది ఆడపిల్లల్ని మోసం చేసి బ్లాక్‌మె యిల్ ఛేయటం వగైరాలు... అతను యిప్పుడు నాగదిలో నేవున్నాడు... అరె... అరె" అంటూ ఫోన్ పెట్టేసి వరుగు పెడుతున్న రాజన్‌తో "ఏయ్ ఏయ్ రాస్కెల్... అంటున్నా అతను వేగాన్ని పెంచటం చూసి వకవక నవ్వుతూ వెనక్కతిరిగి 'సరితా' అన్నాడు.

రెండు చేతులూ జోడించికన్నీళ్లతో నిలబడిన సరిత తలపై ప్రేమగా నిమిరి "పిచ్చిపిల్ల" అన్నారు.

"వాడు పదిరోజులక్రితం నీ గురించి చెప్పాడమ్మా... నేను నమ్మినట్లు నటించాను... లెటర్స్ చూపిస్తానన్నా డు... చూపిస్తే కొడుకు కోడల్ని... సంసారం ఎందుకు పాడుచేయాలని డబ్బు యిస్తానన్నాను. అదయితే ఆశ బాగావుంటుంది. అన్నట్లుగానే లెటర్స్ తెచ్చాడు. అందు కే మీ అత్తయ్యను ప్రీతిని సినిమాకి పంపాను... యింక నీకేం భయంలేదమ్మా... కంటినిండానిద్రపో... వాడేదో చేస్తాడని కంగారు పడకు."

"నిజంగా యస్. ఐ గారు వచ్చివుంటే."

"నా ఫ్రెండ్ కూతురిని యిలాచేస్తే చనిపోయిందని చెప్పేవాడ్ని. అమ్మాయి మీమామగారు అల్లాటప్పామని పిగాడు. అవసరమయినప్పుడు అబద్ధాన్ని నిజం, నిజాన్ని అబద్ధంగా చేయగల లాయరు. తప్పదమ్మా అవసరం అలాంటిది." అంటూ ఆలెటర్స్‌ను మరి కొన్ని కాగితాల మధ్య వేసి పెరట్లో తగులబెడుతున్న మామ గారి ఋణం ఎలాతీర్చుకోవాలో తెలియక 'నాపాలిటి దేవుడు'. అంటూ అతని పాదాలపై వాలిపోయి ఆనందా శ్రువులతో సరిత. ■